# శ్రీ శంకరాచార్య అష్టోత్తర శతనామాది

(2018)

**శ్రీ శాంకర తత్త్వప్రసార అభియాన**
**శ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య మహాసంస్థానము**
**దక్షిణామ్నాయ శ్రీశారదాపీఠము, శృంగేరి**

# Sri Shankaracharya Ashtottara Shatanamaadi - Telugu

Published by &
Printed at : Vidya Bharati Press
(An inhouse publication wing of
Sringeri Sri Sharada Peetham, Karnataka
Ph: 080-23211168)

First Edition : January 2018, Copies : 20000

Copyright : Dakshinamnaya Sri Sharada Peetham,Sringeri

Contribution Value : ₹ 10/-

Copies available at : Dakshinamnaya Sri Sharada Peetham, Sringeri

Audio available at : www.sringeri.net/ashtottara-yajna

Email : publications@sringeri.net

# జగద్గురు శంకరాచార్య
# శ్రీశ్రీ విధుశేఖరభారతీసన్నిధానంవారి అనుగ్రహ సందేశము

శ్రుతిస్మృతిపురాణానామాలయం కరుణాలయమ్ ।
నమామి భగవత్పాదశంకరం లోకశంకరమ్ ॥

సమస్తఆస్తికమహాజనులందరికీ పరమప్రమాణమైనటువంటి శ్రీమద్భగవద్గీతలో భగవంతుడు ఒకమాటను చెప్పాడు. అదేమిటంటే “పరిత్రాణాయ సాధూనాం వినాశాయ చ దుష్కృతామ్ । ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగే యుగే॥” అని. అంటే సనాతనధర్మాన్ని కాపాడడంకోసం మరియు అధర్మాన్ని నాశనముచేయడం కోసం అలాగే దుష్టశిక్షణకోసం మరియు శిష్టపరిరక్షణకోసం నేను ప్రతియొక్క యుగములోనూ ఈ భూమియందు అవతరిస్తాను అని దానియొక్క అర్థము. ఇది కేవలం భగవంతుడి వచనము మాత్రము కాదు, భగవంతుడియొక్క ప్రతిజ్ఞ కూడా. ఏతదనుసారముగానే భగవంతుడు వెనుకటి యుగములలో మత్స్యాది అవతారములలో అనేకమంది లోకకంటకులు, ధర్మవిరోధులు అయిన రాక్షసులను సంహరించి, సనాతనధర్మాన్ని పునరుద్ధరించాడు. అలాగే ఈ కలియుగములో ఇప్పటికి దాదాపు పన్నెండువందల సంవత్సరముల క్రితం పరమేశ్వరుడు ఆదిశంకరాచార్యుల వారి రూపములో ఈ భూమియందు అవతరించాడు.

ఆ కాలంలో మన దేశం యొక్క స్థితి అత్యంత శోచనీయముగా ఉండేది. ప్రజలందరూ ఇహలోకములో, పరలోకములో శ్రేయోదాయకమైన ధర్మాన్ని విడిచిపెట్టి, అధర్మమార్గంలో పాపభీతి లేకుండా యథేచ్ఛగా ప్రవర్తిస్తూండేవారు. ధార్మికమైన కార్యక్రమములు గాని, భగవదారాధన గాని లేకుండా వ్యర్థముగా జీవనము సాగిస్తూండేవారు. అటువంటి శోచనీయమైన స్థితియందు అవతరించిన శ్రీమదాదిశంకరాచార్యులవారు ఈ పరిస్థితికి కారణమైన అనేక వేదవిరుద్ధ మతాలను, నాస్తిక మతాలను ఖండించి, వేదములయందు ప్రతిపాదితమైన మన సనాతనధర్మమును పునరుద్ధరించి, దానిని అన్నిచోట్లా ప్రచారము చేసి, జనులకు ధర్మతత్త్వమును ఉపదేశించి, వాళ్ళు ధర్మమార్గమునందు నడిచేటట్లుగా చేసారు. ఆ మహాపురుషులు మనకు చేసినటువంటి ఈ అనుగ్రహము సాటిలేనిది. వారు గనక అప్పుడు అవతరించకుండా ఉండియుంటే ఇప్పుడు మన దేశం యొక్క స్థితి అత్యంత శోచనీయముగా ఉండేది. ఇవాళ్టిరోజున మనం కొంతవరకైనా ధర్మమును ఆచరిస్తూ , తద్ద్వారా శ్రేయస్సును పొందుతూ, ధన్యులమవుతున్నామనంటే దానికి కారణం శ్రీమదాదిశంకరాచార్యులవారు మనకు చేసిన అనుగ్రహం మరియు ఉపకారము అనేది ఏమాత్రమూ అతిశయోక్తి కాజాలదు. అందువల్లనే సమస్త ఆస్తికమహాజనులకూ శ్రీమదాదిశంకరాచార్యులవారు పూజనీయులు, వందనీయులు సదా

స్మరణీయులు అయినారు.  వారిని పూజించడం, స్మరించడమనేది మనందరికీ శ్రేయోదాయకం అనే విషయాన్ని మనస్సునందుంచుకొని దక్షిణామ్నాయశృంగేరి శారదాపీఠాధీశ్వరులూ, విద్యాతపోమూర్తులూ, అనంతశ్రీవిభూషితులు మా గురువర్యులూ అయిన జగద్గురు శంకరాచార్య శ్రీశ్రీశ్రీభారతీతీర్థ మహాస్వామివారి పరమానుగ్రహముతో "శ్రీశంకరాచార్య అష్టోత్తరశతనామ పారాయణ యజ్ఞము" అనే భవ్యమైన కార్యక్రమాన్ని మన దేశములో అన్నిప్రాంతములలో ఆచరించాలని సంకల్పించడం జరిగినది. శ్రీమదాదిశంకరాచార్యుల వారి పవిత్రమైన నామములను సామూహికముగా అందరూ పారాయణచేసి, వారిని విశేషముగా ఆరాధించి, తద్ద్వారా సమస్తఆస్తికమహాజనులూ శ్రేయస్సును పొందాలి, లోకమునకు క్షేమము చేకూరాలి అనేదే ఈ కార్యక్రమము యొక్క ఉద్దేశ్యము.

భగవంతుడి నామములకు అపారమైన మహిమ శాస్త్రాలలో చెప్పబడినది. అందుచేతనే మనము దేవుడిని 24 నామములతో, 108 నామములతో, త్రిశతి నామములతో, సహస్రనామములతో విశేషముగా అర్చిస్తాము. "ఏకస్య నామ్నో యా శక్తిః పాతకానాం నివర్తనే । తన్నివర్త్యమఘం కర్తుం నాలం లోకాశ్చతుర్దశ ॥" అని భగవంతుడి ఒక్క నామానికి ఎంతశక్తి ఉన్నదో శాస్త్రములలో

చెప్పబడినది. దేవుడి ఒక్క నామమును ఉచ్చరించుటచేత ఎంత పాపము తొలగిపోతుందో అంత పాపాన్ని చేయడానికి ఈ పదినాలుగు భువనాలూ సరిపోవు. అంటే ఈ పదినాలుగు భువనాలలోనూ ఉన్నవారందరూ చేసిన పాపాన్ని తొలగించే శక్తి కేవలము దేవుడి యొక్క ఒక నామమునకు ఉన్నది.

కావున శ్రీశంకరాచార్యులవారియొక్క ఈ అష్టోత్తర శతనామములను మనము అత్యంత శ్రద్ధాభక్తులతో ఉచ్చరిస్తే మన సమస్త పాపములూ తొలగి మనం పవిత్రులమవుతాము అనే విషయంలో అణువంత కూడా సందేహానికి ఆస్కారము లేదు. అందువల్ల సమస్తఆస్తికమహాజనులూ ఈ పుణ్యప్రదమైనటువంటి శ్రీశంకరాచార్య అష్టోత్తర శతనామ పారాయణ యజ్ఞములో పాల్గొని, శ్రీమదాదిశంకరాచార్యులవారియొక్క పవిత్రములైన అష్టోత్తరశత నామములను పారాయణ చేసి, తద్ద్వారా వారియొక్క అనుగ్రహాన్ని పొంది, శ్రేయస్సును పొందగలరు అని మేము అభిలషిస్తున్నాము.

# నివేదన

భగవంతుని నామోచ్చారణ మహత్త్వము మహాభారతములో ఉల్లేఖింపబడినది. ధర్మరాజు భీష్ముడిని "కో ధర్మః సర్వధర్మాణాం భవతః పరమో మతః" అన్ని ధర్మములకంటే గొప్ప ధర్మము ఏది? అని ప్రశ్నించాడు. అప్పుడు "ఏష మే సర్వధర్మాణాం ధర్మోఽధికతమో మతః । యద్భక్త్యా పుణ్డరీకాక్షం స్తవైరర్చేన్నరః సదా ॥" భగవంతుడిని భక్తితో భజించుట అన్నిధర్మముల కంటె చాలా విశేషమైనదని భీష్ముడు ధర్మరాజుకు ఉపదేశించాడు.

భీష్ముని ఈ మాటయొక్క తాత్పర్యమును విష్ణుసహస్రనామ భాష్యమందు ఆదిశంకరులు "భగవంతుడి నామోచ్చారణ అనే ఈ ధర్మమును ఆచరించుటకు ప్రతియొక్క మనుష్యునకూ సాధ్యమగుటయే దీని వైశిష్ట్యము" అని ప్రతిపాదించినారు. ఈ నామోచ్చారణచేత మానవుడు అత్యంత సులభంగా తన సకలపాపములనూ తొలగించుకోవచ్చు మరియు ఈ మార్గమునకు ప్రతి ఒక్కరూ అర్హులే.

8వ శతాబ్దంలో సనాతనధర్మమునకు చ్యుతికలిగిన సందర్భములో భగవంతుడు శ్రీఆదిశంకరుల రూపములో అవతరించి ఈ ధర్మమును పరిరక్షించాడు. అటువంటి ఆదిశంకరాచార్యుల వారి అష్టోత్తర శతనామ పారాయణ పాపనాశకమనుటలో సందేహం లేదు. ఈ ఉద్దేశ్యముతోనే

జగద్గురుశంకరాచార్య శ్రీశ్రీభారతీతీర్థ మహాసన్నిధానంవారి మరియు జగద్గురుశంకరాచార్య శ్రీశ్రీవిధుశేఖరభారతీ సన్నిధానంవారి దివ్యానుగ్రహముతో శ్రీశాంకరతత్త్వప్రసార అభియానము "శ్రీ శంకరాచార్య అష్టోత్తరశతనామ పారాయణ యజ్ఞము"ను రాష్ట్రమంతటా ప్రారంభించినది.

సమస్తాస్తికమహాజనులు ఈ యజ్ఞములో పాల్గొని భగవత్కృపకు పాత్రులవ్వవలెనని మా మనవి. అష్టోత్తరశతనామములతో కూడిన ఈ పుస్తకము పారాయణకర్తలందరికి ఉపయుక్తమగునని ఆశిస్తున్నాము. దీని ముద్రణకు సహకరించిన ప్రతీఒక్కరికీ కృతజ్ఞతలను అర్పిస్తున్నాము.

శ్రీ పి.శ్రీనివాస బంగారయ్య శర్మ
రాజ్యసంచాలకులు ఆంధ్ర మరియు తెలంగాణ
శ్రీ శంకరాచార్య అష్టోత్తరశతనామ పారాయణ యజ్ఞము
శ్రీశారదాపీఠము, శృంగేరి.

గురుసేవాధురీణ
డా॥ వి. ఆర్. గౌరీశంకర్
ఎడ్మినిస్ట్రేటర్,
శ్రీశారదాపీఠము, శృంగేరి.

# ఏకశ్లోకీ

కిం జ్యోతిస్తవ భానుమానహని మే రాత్రౌ ప్రదీపాదికం
స్యాదేవం రవిదీపదర్శనవిధౌ కిం జ్యోతిరాఖ్యాహి మే ।
చక్షుస్తస్య నిమీలనాదిసమయే కిం ధీర్ధియో దర్శనే
కిం తత్రాహమతో భవాన్ పరమకం జ్యోతిస్తదస్మి ప్రభో ॥

# శ్రీగురువందన

శంకారూపేణ మచ్చిత్తం పంకీకృతమభూద్యయా ।
కింకరీ యస్య సా మాయా శంకరాచార్యమాశ్రయే ॥1॥

ప్రహ్లాదవరదో దేవో యో నృసింహః పరో హరిః ।
నృసింహోపాసకం నిత్యం తం నృసింహగురుం భజే ॥2॥

శ్రీసచ్చిదానంద శివాభినవ్యనృసింహభారత్యభిధాన్ యతీంద్రాన్ ।
విద్యానిధీన్ మంత్రనిధీన్ సదాత్మనిష్ఠాన్ భజే మానవశంభురూపాన్ ॥3॥

సదాత్మధ్యాననిరతం విషయేభ్యః పరాఙ్ముఖం ।
నౌమి శాస్త్రేషు నిష్ణాతం చంద్రశేఖరభారతీం ॥4॥

వివేకినం మహాప్రజ్ఞం ధైర్యౌదార్యక్షమానిధిం ।
సదాభినవపూర్వం తం విద్యాతీర్థగురుం భజే ॥ 5 ॥

అజ్ఞానాం జాహ్నవీతీర్థం విద్యాతీర్థం వివేకినాం ।
సర్వేషాం సుఖదం తీర్థం భారతీతీర్థమాశ్రయే ॥ 6 ॥

విద్యావినయసంపన్నం వీతరాగం వివేకినం ।
వందే వేదాంతతత్త్వజ్ఞం విధుశేఖరభారతీం ॥ 7 ॥

# బిరుదావళి

శ్రీమత్పరమహంసపరివ్రాజకాచార్యవర్య-

పదవాక్యప్రమాణపారావారపారీణ-యమనియమాసన-

ప్రాణాయామప్రత్యాహారధారణాధ్యానసమాధ్యష్టాంగయోగానుష్ఠాననిష్ఠ-

తపశ్చక్రవర్తి-అనాద్యవిచ్ఛిన్నశ్రీశంకరాచార్యగురుపరంపరాప్రాప్త-

షడ్దర్శనస్థాపనాచార్య-వ్యాఖ్యానసింహాసనాధీశ్వర-

సకలనిగమాగమసారహృదయ-సాంఖ్యత్రయప్రతిపాదక-

వైదికమార్గప్రవర్తక-సర్వతంత్రస్వతంత్ర-ఆదిరాజధానీ-

విద్యానగరమహారాజధానీ-కర్ణాటకసింహాసనప్రతిష్ఠాపనాచార్య-

శ్రీమద్రాజాధిరాజగురు-భూమండలాచార్య-ఋష్యశృంగపురవరాధీశ్వర-

తుంగభద్రాతీరవాసి-శ్రీమద్విద్యాశంకరపాదపద్మారాధక-

శ్రీమజ్జగద్గురు-శ్రీమదభినవవిద్యాతీర్థమహాస్వామిగురుకరకమలసంజాత-

శ్రీమజ్జగద్గురు-శ్రీభారతీతీర్థమహాస్వామినాం తత్కరకమలసంజాత-

శ్రీమజ్జగద్గురు-శ్రీవిధుశేఖరభారతీ-మహాస్వామినాంచ

చరణారవిందయోః సాష్టాంగప్రణామాన్ సమర్పయామః ॥

# గణేశస్తుతి

సదా బాలరూపాపి విఘ్నాద్రిహంత్రీ
మహాదంతివక్త్రాపి పంచాస్యమాన్యా ।
విధీంద్రాదిమృగ్యా గణేశాభిధా మే
విధత్తాం శ్రియం కాపి కల్యాణమూర్తిః ॥

# శ్రీ శారదావర్ణమాలాస్తవము

**శ్రీ**శివాపూజ్యపాదాబ్జా శ్రీకంధరసహోదరీ ।
శ్రీధుతస్ఫటికా భూయాత్ శ్రియై మే శారదాఽనిశం ॥ 1 ॥

**శా**రదాభ్రసదృగ్వస్త్రాం నీలనీరదకుంతలాం ।
పారదాం దుఃఖవారాశేః శారదాం సతతం భజే ॥ 2 ॥

**ర**త్నచిత్రితభూషాఢ్యాం ప్రత్నవాక్ స్తుతవైభవాం ।
నూత్నసారస్యదాం వాణీం కృత్స్న జ్ఞానాప్తయే స్తుమః ॥ 3 ॥

**దా**డిమీబీజరదనాం దాంత్యాదిగుణదాయినీం ।
దానధిక్కృతకల్పద్రుం దాసోఽహం నౌమి శారదాం ॥ 4 ॥

**యై**ః సదా పూజితా ధ్యాతా యైషా శృంగపురస్థితా ।
శారదాంబా లోకపూజ్యాః త ఏవ హి నరోత్తమాః ॥ 5 ॥

**న**మత్సురీ–కైశ్య–గంధలుబ్ధభ్రమరరాజితం ।
నతేష్టదానసురభిం వాణీపాదాంబుజం స్తుమః ॥ 6 ॥

**మ**స్తరాజచ్చంద్రలేఖా పుస్తశోభికరాంబుజా ।
త్రస్తైణనయనా వాణీ ధ్వస్తాఘం మాం తనోత్వరం ॥ 7 ॥

శారదాపాదసరసీరుహసంసక్త చేతసా ।
యతినా రచితం స్తోత్రం పఠతాం శివదాయకం ॥ 8 ॥

# శ్రీ శంకరభగవత్పాదాచార్యస్తవము

ముదా కరేణ పుస్తకం దధానమీశరూపిణం
తథాఽపరేణ ముద్రికాం నమత్తమోవినాశినీం ।
కుసుంభవాససావృతం విభూతిభాసిఫాలకం
నతాఘనాశనే రతం నమామి శంకరం గురుం ॥ 1 ॥

పరాశరాత్మజప్రియం పవిత్రితక్షమాతలం
పురాణసారవేదినం సనందనాదిసేవితం ।
ప్రసన్నవక్త్రపంకజం ప్రపన్నలోకరక్షకం
ప్రకాశితాద్వితీయతత్త్వమాశ్రయామి దేశికం ॥ 2 ॥

సుధాంశుశేఖరార్చకం సుధీంద్రసేవ్యపాదుకం
సుతాదిమోహనాశకం సుశాంతిదాంతిదాయకం ।
సమస్తవేదపారగం సహస్రసూర్యభాసురం
సమాహితాఖిలేంద్రియం సదా భజామి శంకరం ॥ 3 ॥

యమీంద్రచక్రవర్తినం యమాదియోగవేదినం
యథార్థతత్త్వబోధకం యమాంతకాత్మజార్చకం ।
యమేవ ముక్తికాంక్షయా సమాశ్రయంతి సజ్జనాః
నమామ్యహం సదా గురుం తమేవ శంకరాభిధం ॥ 4 ॥

స్వబాల్య ఏవ నిర్భరం య ఆత్మనో దయాలుతాం
దరిద్రవిప్రమందిరే సువర్ణవృష్టిమానయన్ ।
ప్రదర్శ్య విస్మయాంబుధౌ న్యమజ్జయత్సమాంజనాన్
స ఏవ శంకరస్సదా జగద్గురుర్గతిర్మమ ॥ 5 ॥

యదీయపుణ్యజన్మనా ప్రసిద్ధిమాప కాలటీ
యదీయశిష్యతాం వ్రజన్ స తోటకోఽపి పప్రథే ।
య ఏవ సర్వదేహినాం విముక్తిమార్గదర్శకః
నరాకృతిం సదాశివం తమాశ్రయామి సద్గురుం ॥ 6 ॥

సనాతనస్య వర్త్మనః సదైవ పాలనాయ యః
చతుర్దిశాసు సన్మఠాన్ చకార లోకవిశ్రుతాన్ ।
విభాండకాత్మజాశ్రమాదిసుస్థలేషు పావనాన్
తమేవ లోకశంకరం నమామి శంకరం గురుం ॥ 7 ॥

యదీయహస్తవారిజాతసుప్రతిష్ఠితా సతీ
ప్రసిద్ధశృంగభూధరే సదా ప్రశాంతిభాసురే ।
స్వభక్తపాలనవ్రతా విరాజతే హి శారదా
స శంకరః కృపానిధిః కరోతు మామనేనసం ॥ 8 ॥

ఇమం స్తవం జగద్గురోర్గుణానువర్ణనాత్మకం
సమాదరేణ యః పఠేదనన్యభక్తిసంయుతః ।
సమాప్నుయాత్సమీహితం మనోరథం నరోఽచిరాత్
దయానిధేస్స శంకరస్య సద్గురోః ప్రసాదతః ॥ 9 ॥

అవతీర్ణశ్చ కాలట్యాం కేదారేఽన్తర్హితశ్చ యః ।
చతుష్పీఠప్రతిష్ఠాతా జయతాచ్ఛంకరో గురుః ॥

# ఏకశ్లోకీ శంకరదిగ్విజయః

ఆర్యాంబాజఠరే జనిర్ద్విజసతీదారిద్ర్య నిర్మూలనం
సంన్యాసాశ్రయణం గురూపసదనం శ్రీమండనాదేర్జయః ।
శిష్యౌఘగ్రహణం సుభాష్యరచనం సర్వజ్ఞపీఠాశ్రయః
పీఠానాం రచనేతి సంగ్రహమయీ సైషా కథా శాంకరీ ॥

# సంకల్పం

మమోపాత్త-సమస్త-దురితక్షయద్వారా శ్రీపరమేశ్వరప్రీత్యర్థం
సర్వేషాం ఆస్తికమహాజనానాం క్షేమస్థైర్య-వీర్యవిజయ-అభయ-
ఆయురారోగ్య-ఐశ్వర్యాభివృద్ధ్యర్థం, సమస్త-దురితోపశాంత్యర్థం,
సమస్త-మంగలావాప్త్యర్థం, సమస్త-అభ్యుదయార్థం చ,
ధర్మార్థ-కామమోక్షాఖ్య-చతుర్విధపురుషార్థసిద్ధ్యర్థం,
శ్రీమచ్ఛంకరభగవత్పాదాచార్యాఖ్య-సద్గురుప్రసాదసిద్ధ్యర్థం,
శ్రీసద్గురుప్రసాదేన సర్వేషాం ఆస్తికమహాజనానాం సద్విద్యా-
సద్బుద్ధిప్రాప్త్యర్థం, చిత్తశాంతి-సుఖసంతోషాద్యభివృద్ధ్యర్థం,
దేశోపప్లవనివృత్త్యర్థం, శ్రీమచ్ఛంకరభగవత్పాదాచార్య-ప్రీత్యర్థం
శ్రీమచ్ఛంకరభగవత్పాదాచార్య-అష్టోత్తర-శతనామ-పారాయణం కరిష్యే ॥

# శ్రీశంకర భగవత్పాదాచార్య అష్టోత్తర శతనామావళి

శ్రీశంకరాచార్యవర్యాయ నమః

బ్రహ్మానందప్రదాయకాయ నమః

అజ్ఞానతిమిరాదిత్యాయ నమః

సుజ్ఞానాంబుధిచంద్రమసే నమః

వర్ణాశ్రమప్రతిష్ఠాత్రే నమః

శ్రీమతే నమః

ముక్తిప్రదాయకాయ నమః

శిష్యోపదేశనిరతాయ నమః

భక్తాభీష్టప్రదాయకాయ నమః

సూక్ష్మ తత్త్వరహస్యజ్ఞాయ నమః 10

కార్యాకార్యప్రబోధకాయ నమః

జ్ఞానముద్రాంచితకరాయ నమః

శిష్యహృత్తాపహారకాయ నమః

పరివ్రాజాశ్రమోద్ధర్త్రే నమః

సర్వతంత్రస్వతంత్రధియే నమః

అద్వైతస్థాపనాచార్యాయ నమః

సాక్షాచ్ఛంకరరూపధృతే నమః

షణ్మతస్థాపనాచార్యాయ నమః
త్రయీమార్గప్రకాశకాయ నమః
వేదవేదాంతతత్త్వజ్ఞాయ నమః 20
దుర్వాదిమతఖండనాయ నమః
వైరాగ్యనిరతాయ నమః
శాంతాయ నమః
సంసారార్ణవతారకాయ నమః
ప్రసన్నవదనాంభోజాయ నమః
పరమార్థప్రకాశకాయ నమః

పురాణస్మృతిసారజ్ఞాయ నమః

నిత్యతృప్తాయ నమః

మహతే నమః

శుచయే నమః 30

నిత్యానందాయ నమః

నిరాతంకాయ నమః

నిస్సంగాయ నమః

నిర్మలాత్మకాయ నమః

నిర్మమాయ నమః

నిరహంకారాయ నమః

విశ్వవంద్యపదాంబుజాయ నమః

సత్త్వప్రధానాయ నమః

సద్భావాయ నమః

సంఖ్యాతీతగుణోజ్జ్వలాయ నమః 40

అనఘాయ నమః

సారహృదయాయ నమః

సుధియే నమః

సారస్వతప్రదాయ నమః

సత్యాత్మనే నమః

పుణ్యశీలాయ నమః

సాంఖ్యయోగవిచక్షణాయ నమః

తపోరాశయే నమః

మహాతేజసే నమః

గుణత్రయవిభాగవిదే నమః 50

కలిఘ్నాయ నమః

కాలకర్మజ్ఞాయ నమః

తమోగుణనివారకాయ నమః

భగవతే నమః

భారతీజేత్రే నమః

శారదాహ్వానపండితాయ నమః

ధర్మాధర్మవిభాగజ్ఞాయ నమః

లక్ష్యభేదప్రదర్శకాయ నమః

నాదబిందుకలాభిజ్ఞాయ నమః

యోగిహృత్పద్మభాస్కరాయ నమః 60

అతీంద్రియజ్ఞాననిధయే నమః

నిత్యానిత్యవివేకవతే నమః

చిదానందాయ నమః

చిన్మయాత్మనే నమః

పరకాయప్రవేశకృతే నమః

అమానుషచరిత్రాఢ్యాయ నమః

క్షేమదాయినే నమః

క్షమాకరాయ నమః

భవ్యాయ నమః

భద్రప్రదాయ నమః 70

భూరిమహిమ్నే నమః

విశ్వరంజకాయ నమః

స్వప్రకాశాయ నమః

సదాధారాయ నమః

విశ్వబంధవే నమః

శుభోదయాయ నమః

విశాలకీర్తయే నమః

వాగీశాయ నమః

సర్వలోకహితోత్సుకాయ నమః

కైలాసయాత్రా-సంప్రాప్త-చంద్రమౌళి-ప్రపూజకాయ నమః 80

కాంచ్యాం శ్రీచక్రరాజాఖ్య-యంత్రస్థాపన-దీక్షితాయ నమః

శ్రీచక్రాత్మక-తాటంక-తోషితాంబా-మనోరథాయ నమః

శ్రీబ్రహ్మసూత్రోపనిషద్భాష్యాది-గ్రంథకల్పకాయ నమః

చతుర్దిక్చతురామ్నాయ ప్రతిష్ఠాత్రే నమః

మహామతయే నమః

ద్విసప్తతిమతోచ్ఛేత్రే నమః

సర్వదిగ్విజయప్రభవే నమః

కాషాయవసనోపేతాయ నమః

భస్మోద్ధూలితవిగ్రహాయ నమః

జ్ఞానాత్మకైకదండాఢ్యాయ నమః 90

కమండలులసత్కరాయ నమః

గురుభూమండలాచార్యాయ నమః

భగవత్పాదసంజ్ఞకాయ నమః

వ్యాససందర్శనప్రీతాయ నమః

ఋష్యశృంగపురేశ్వరాయ నమః

సౌందర్యలహరీముఖ్య-బహుస్తోత్ర-విధాయకాయ నమః

చతుష్షష్టికలాభిజ్ఞాయ నమః

బ్రహ్మరాక్షసమోక్షదాయ నమః

శ్రీమన్మండనమిశ్రాఖ్య-స్వయంభూజయ-సన్నుతాయ నమః

తోటకాచార్యసంపూజ్యాయ నమః 100

పద్మపాదార్చితాంఘ్రికాయ నమః

హస్తామలక-యోగీంద్ర-బ్రహ్మజ్ఞాన-ప్రదాయకాయ నమః

సురేశ్వరాఖ్య-సచ్ఛిష్య-సన్న్యాసాశ్రమదాయకాయ నమః

నృసింహభక్తాయ నమః

సద్రత్నగర్భహేరంబ-పూజకాయ నమః

వ్యాఖ్యాసింహాసనాధీశాయ నమః

జగత్పూజ్యాయ నమః

జగద్గురవే నమః 108

శ్రీమచ్ఛంకరభగవత్పాదాచార్యస్వామినే నమః

# శ్రీమజ్జగద్గురు శంకరాచార్యుల ఆరతి

జయ భగవన్ జయ శంకర విద్యాకల్పతరో ।
నిర్మథితశ్రుతిసాగర జయ జయ భువనగురో ॥జయ దేవ జయ దేవ॥

ధర్మస్థాపనహేతోర్లీలాతనుధారిన్
లోకానుగ్రహహేతోర్బ్రహ్మణి సంన్యాసిన్ ।
కల్యుద్భవనానావిధపాఖండధ్వంసిన్
అద్వైతామృతవృష్ట్యా జడజీవోద్ధారిన్ ॥ 1 ॥

శ్రుతిశిరసస్తత్త్వానామేకస్త్వం వేత్తా
పరపక్షాణాం పవిరివ విదితస్త్వం భేత్తా ।
సంశీతేర్యుక్తిబలాదేకస్త్వం ఛేత్తా
త్వద్భాష్యామృతపుష్టః కో ను జనః ఖేత్తా ॥ 2 ॥

శారదయాపి నుతం త్వాం స్తోతుమలం కోఽహం
మర్షయ మే త్వసమంజసమక్షరసందోహం ।
స్పర్శమణే స్వర్ణీకురు మాం మలినం లోహం
స్థిత్వా మే హృద్యనిశం వారయ మమ మోహం ॥ 3 ॥

త్వచ్చరితానుధ్యానాదాచారే శుద్ధిం
త్వద్భాష్యశ్రవణాదప్యనఘామిహ బుద్ధిం ।
విందేమ త్వన్మార్గాశ్రయణాత్ పుణ్యర్ద్ధిం
దేహి గురో కరుణాఘన నిఃశ్రేయససిద్ధిం ॥ 4 ॥

# మంగళము

మంగళం గురు శ్రీ చంద్రమౌళీశ్వరగే ।
శక్తిగణపతి శారదాంబెగే శంకరాచార్యరిగే ॥ ప ॥

కాలభైరవగే కాళి దుర్గిగే ।
వీర ధీర శూర హనుమ మారుతి చరణక్కే ॥ 1 ॥

మల్లికార్జునగే చెల్వ జనార్దనగే ।
అంబాభవాని కంబద గణపతి చండిచాముండిగే ॥ 2 ॥

విద్యారణ్యరిగే విద్యాశంకరగే ।
వాగీశ్వరిగే వజ్రదేహ గరుడాంజనేయరిగే ॥ 3 ॥

తుంగభద్రేగే శృంగనివాసినిగే ।
శృంగేరిపురదొళు నెలెసిరువంథ శారదాంబెగే ॥ 4 ॥

సచ్చిదానంద శివ అభినవ నృసింహభారతిగే
చంద్రశేఖరభారతీ గురు సార్వభౌమరిగే
చంద్రశేఖరభారతీ గురు విద్యాతీర్థరిగే
చంద్రశేఖరభారతీ గురు భారతీతీర్థరిగే
చంద్రశేఖరభారతీ విధుశేఖరభారతిగే ॥ 5 ॥

Audio available at : www.sringeri.net/ashtottara-yajna